# సర్ధార్ గౌతు లచ్చన్న గౌడ్‌కు ఘననివాళి



**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** ముల్కీ నిబంధనల రద్దు ముఖ్యమా? ముఖ్యమంత్రి పదవి ముఖ్యమా?లి అని అడిగితే ముల్కీ నిబంధనల రద్దే ముఖ్యమన్న! తెలుజాతి ముద్దు బిడ్డ జై ఆంధ్ర ఉద్యమం చేపట్టిన యోధుడు 1938 లోనే రైతుల కష్టాల పై సిక్కోలు నుండి చెన్నపట్నం(చెన్నై) వరకు 2400 కిలోమీటర్ల సుదీర్ఘ రైతు రక్షణ మహా పాదయాత్ర చేసిన రైతు బాంధవుడు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు చలమోలు అశోక్ గౌడ్ అన్నారు. శనివారం సర్దార్ గౌతు లచ్చున్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అశోక్ గౌడ్ పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చలమోలు అశోక్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశంలో సర్దార్ బిరుదాంకితులలో ప్రముఖుడు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న గారి వర్దంతి. వారికి ఘన నివాళులు అర్పిస్తూన్నామన్నారు..సర్దార్ గౌతు లచ్చన్న 29 సంవత్సరాల వయసులోలి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో బారువ(ఇచ్ఛాపురం) నుండి మద్రాస్ వరకు లి2,400 కిలోమీటర్ల సుధీర్ఘ పాదయాత్రలి నిర్వహించి పెను సంచలనం సృష్టించారని అశోక్ గౌడ్ అన్నారు. చల్ల చింతలపూడి గ్రామంలో దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన జై గౌడ సంఘం నాయకులు నూతి రవీందర్ గౌడ్. స్వర్గీయ సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నూతి రవీందర్ గౌడ్ పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

## గోపన్నపాలెంలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు చేస్తున్న టిడిపి నేతలు, పంచాయతీ కార్యదర్శి



**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** పారిశుధ్ధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ఆదేశాలతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పర్యవేక్షణ పనులను టిడిపి నాయకులు నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి సీనియర్ నేత మారగాని సత్యనారాయణ. తెలుగుదేశం పార్టీ యువ నేత ఏనుగు కేబుల్ శీను. యువ నేత బొర్రాచందు, సాగునీటి వినియోదార సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము. బజారు గణేషు, మాజీ ఎంపీటీసీ కొలంటి దుర్గాభవాని ప్రసాద్ కొండేటి హనుమంతు, పంచాయతీ కార్యదర్శి స్టాలిన్ బాబు సచివాలయ సిబ్బందితో కలిసి రోడ్డు ఇరువైపులా ఉన్న పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించే పనులను వారు స్వయంగా సిబ్బందితో కలిసి పరిశీలించి పనులను చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన భాజపా నాయకులు కూటమి సభ్యులు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు

## శ్రీలత గౌతమికి అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డు



**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఎన్జీవో డిపార్ట్మెంట్ విద్య వైద్య ఉపాధి ప్రణాళిక వ్యవస్థ వారిచే ఎస్ ఎస్ ఓ స్వర్ణలత ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ స్వర్ణలత చే విద్యా వైద్య సామాజిక రంగాలలో విశేష సేవలందించి, కృషి చేసిన వారినీ గుర్తించి సత్కరించడం జరిగింది. ఇందులో భాగంగా వట్లూరు లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల తెలుగు జూనియర్ లెక్చరర్ గోరింక శ్రీలతగౌతమి ని గుర్తించి స్వర్ణ ఫౌండేషన్ వారు ఉత్తమ అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డును. ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పెదపాడు మండలం వట్లూరులో గురుకుల పాఠశాలలో సన్మాన సభ ఏర్పాటు చేసి ప్రిన్సిపల్ దాసరి మీరు ఝాన్సీరాణి సిబ్బంది శ్రీలతగౌతమి నీ ఘనంగా సత్కరించారు.

## స్వచ్ఛా-ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

### చెత్త సేకరణ బండ్లు ప్రారంభోత్సవం




**పెద్దకడబూరు ఏప్రిల్ 19 (నవభూమి)** పెద్దకడబూరు మండల కేంద్రంలో మండల ఎంపీపీ శ్రీవిద్య ఆధ్వర్యంలో శనివారం చెత్త సేకరణ బండ్లను ఇంటింటి సేకరణ నిమిత్తం ప్రారంభోత్సవం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన బండ్లను గ్రామంలోని అన్ని వీధులు తిరిగి ఎస్సీ కాలనీ బీసీ కాలనీ ఇలా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ సేకరించి ట్రాక్టర్ ద్వారా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డుకు తరలించాలని పంచాయతీ కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బసల దొడ్డి ఈరన్న వైఎస్ఆర్సిపి మంత్రాలయం బూత్ కమిటీ అధ్యక్షులు బాపురం చంద్రశేఖర్ రెడ్డి విజయేంద్ర రెడ్డి హౌసింగ్ ఏఈ నాగన్న తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు తలారి అంజి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మబ్బు ఆంజనేయ రైతు సంఘం నాయకులు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఈశ్వరి

**ఉప్పలగుప్తం (నవ భూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయము నందు గ్రామ సర్పంచ్ శ్రీమతి వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిలో భాగంగా వివ్యర్థాల నిర్వహణ ర్యాలీ నిర్వహించి అనంతరం, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను గ్రామస్తులతో నిర్వహించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి ఆవరణలో ఉన్నవివ్యర్థాల తో రేడియేషన్ పెరుగుతుందని అందు చే.వివ్యర్థాలను పంచాయతీ కార్యాలయము నందు అందజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పోలీసులకు అవంతి ఫీడ్ అధినేత డ్రోన్‌లు అందజేత






**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రముఖ అవంతి ఫీడ్స్ అధినేత అల్లూరి ఇంద్ర కుమార్ సుమారు 8,00,000 లక్షల రూపాయల విలువగల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన డ్రోన్‌ను శనివారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏలూరు రేంజ్ ఐజి శ్రీ జి వి జి అశోక్ కుమార్ చేతుల మీదుగా జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ కి అంద చేశారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "సమాజ భద్రత మరియు ప్రజల రక్షణలో పోలీసు విభాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ఈ కాలంలో అత్యంత కీలకంగా మారిందన్నారు, ఇలాంటి సమయంలో, అవంతి ఫీడ్స్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి, పోలీసు విభాగానికి ముఖ్యమైన వనరులను అందించడం అభినందనీయం అన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, "ప్రజల భాగస్వామ్యం మరియు సహకారమే పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయగలదని మేము నమ్ముతున్నామన్నారు, అవంతి ఫీడ్స్ చూపిన ఉదారత, ఇతర సంస్థలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనీ అన్నారు. ప్రజల ప్రాణ, ధన రక్షణకు పోలీసులు చేస్తున్న నిరంతరం కృషి కి నూతన సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకునీ నేర నియంత్రణ లో ముందడుగు వేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ జివి జి అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం కలిగినటువంటి డ్రోన్ కెమెరాను పోలీస్ శాఖకు అందించడం ఎంతో అభినందనీయమని గతంలో పోలీస్ సిబ్బందితో అనేక రకాల కే సులను చేదించడం జరిగిందని నేటి ఆధునిక యుగములో నేరస్తులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలకు పాల్పడటం జరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు వారి యొక్క ఆదేశాలపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ విధి నిర్వహణ లో మరింత ప్రగతిని సాధిస్తా మన్నా రు,గతంలో మారుమూల ప్రాంతాలలో పేకాటలు గాని అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై దాడులు చేసే సమయాలలో ఆ చుట్టుప్రక్కల ముళ్ళ పోదలు ఉండేవని అన్నారు, ఎక్కువగా ఉభయగోదావరి జిల్లాల్లో కాలువలు చెరువులు ఉండటం వలన పోలీస్ వారు దాడులు నిర్వహించే సమయాలలో కొంతమంది కాలవలు మరియు చెరువులు నేలపై పడిపోవడం కొన్ని సందర్భాలలో వారు క్షతగాత్రులు అవ్వడం జరుగుతూ ఉండేదని ఈ డ్రోన్ కెమెరా ద్వారా పరిసర ప్రాంతాలలో పోలీసు వారు ముందు స్త జాగ్రత్తలు తీసుకునే అవకాశాలను ఉంటాయని డ్రోన్ కెమెరాలను మరియు సీసీ కెమెరాలు ప్రజల భాగస్వామ్యంతో పెంపొందించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారికి అభినందనీయులని సదరు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో అవంతి ఫీట్స్ అధినేత శ్రీ అల్లూరి ఇంద్ర కుమార్ గారు మాట్లాడుతూ ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం సమాజ భద్రత మరియు ప్రజల రక్షణలో పోలీసులు భాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడం గమనించిన అవంతి ఫీట్స్ సమస్త కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఈ డ్రోన్ ని బహూకరించినట్లు గా తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ శ్రీ ఎన్ సూర్య చంద్రరావు గారు, ఏలూరు డిఎస్పి శ్రీ డి శ్రావణ్ కుమార్ గారు పోలవరం డిఎస్పి శ్రీ ఎం వెంకటేశ్వరరావు గారు, ఏ ఆర్ డి ఎస్ పి చంద్రశేఖర రావు గారు ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు గారు, పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు గారు ఏ ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్ గారి కోయిలగూడెం ఎస్పై చంద్రశేఖర్ గారు ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ గారి పలువురు పోలీసు ఉన్నతాధికారులు, అవంతి ఫీడ్స్ ప్రతినిధులు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### వైభవంగా గాలాయగూడెంలో శ్రీ నాగస్విని

# పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

- రెండవ రోజు పలు సాంస్కృతి కార్యక్రమాలతో శ్రీ నాగస్విని అమ్మవారి ఆలయం
- భక్తులతో పోటెత్తిన శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి



**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లనే కోరిన కోరికలు తీర్చే కలపవల్లిగా సంతాన లక్ష్మి గా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం పూజారి వారి ఆడపడుచు గ్రామదేవత శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన గ్రామమైన గాలాయగూడెం లో ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నామని శ్రీ నాగస్విని అమ్మవారి ఆలయ నిర్వాహకులు, పూజారి శ్రీనివాసరావు కనకదుర్గ, పూజారి అన్నవరం దుర్గమ్మ దంపతులు అన్నారు.ఆలయంలో గ్రామస్థులు ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు కోలాటం నిర్వహించారు. నాగేశ్వని పేరంటాల తల్లి అమ్మవాని పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . శ్రీ నాగశ్రీ ఉత్సవాలను గ్రామ టిడిపి అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. జనసేన ముఖ్య నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు. తెలుగు యువత అధ్యక్షులు దొరేపల్లి రమేష్. పూజారి రామచంద్రరావు ఠాగూర్. ఏనుగు రామకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలను శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ కొనకల్ల శివమణి గౌడ్ . మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ పలువురు దర్శించుకున్నారు. అదే విధంగా అమ్మవారి 4వ వార్షికోత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేకంగా ఘనంగా పూజలు నిర్వహించారు. నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ , కొనకల్ల శివమణి గౌడ్ .ఏనుగు రామకృష్ణ సహా పలువురు కూటమి నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారునేడు శ్రీ నాగస్విని ఆలయావరణలో నిప్పుల గుండం శ్రీ నాగస్విని అమ్మవారి ఆలయం వద్ద భారీ అగ్నిగుండం నిప్పుల గుండం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు ఉత్సవ కమిటీ తెలిపింది. పిల్లలు లేని కష్టాల్లో ఉన్నవారు సంతానం లేని వారు చీడ పీడలతో బాధపడేవారు వేలాదిమంది ఈ అగ్నిగుండ ప్రవేశంలో పాల్గొన్న నేపథ్యంలో శ్రీ గాలాయగూడెం శ్రీ నాగశ్విని కమిటీ అన్ని ఏర్పాట్ల చేసింది

### ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన

# మహనీయుడు జయంతి రావు

- దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డిబి లోక్
- ఐదో వర్ధంతి సందర్భంగా ఘన నివాళి





**ఉప్పలగుప్తం (నవభూమి)** నిత్యం పేద ప్రజల అభ్యున్నతి కోసం పరితపించి ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు దివంగత రేవు జయంతి రావు అని దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డిబి లోక్ కన్వీనర్ జంగా బాబురావు ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు జయంతి రావు సేవలను కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు రేవు జయంతి రావు ఐదో వర్ధంతి సందర్భంగా శనివారం స్వగ్రామం ఎస్ యానం లో జయంతి రావు చిత్రపటానికి దళిత ఐక్యవేదిక నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరుడైన జయంతి రావు ఎస్ యానం గ్రామం మరియు మండలంలో ఉన్న పేద ప్రజల సమస్యల పరిష్కారానికై అలుపెరగని కృషిచేసి ప్రజలందరికీ దూరమువ్వడం విచారకరమని ముఖ్యంగా దళిత సమాజానికి ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు ఎలాంటి పదవులు ఆశించకుండా నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జయంతి రావు అని జీవితాంతం డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లడానికి అందరికీ విద్య కొరకు గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు జయంతి రావుని స్ఫూర్తిగా తీసుకొని తన కుమారుడు తిరుపతిరావు నేడు ప్రజల కోసం పనిచేయడం చాలా ఆనందదాయకమని అన్నారు ప్రజల మనిషి అయినా జయంతి రావుని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డి బిలోక్ జంగా బాబురావు ఇసుక పట్ల రఘుబాబు పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు చల్లపల్లి సర్పంచ్ ఇసుకపట్ల జయమని రఘుబాబు ముత్తబత్తుల శ్రీను ఉడుము కిషోర్ పాలమూరి వెంకట రెడ్డి రేవు నాగేశ్వరరావు భూల దుర్గాప్రసాద్ రేవు ఎర్రబ్బాయి రేవు స్వామి నాగబాబు మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## సోమవారపు పాడులో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని

### సోమవరపుపాడు టు వేగివాడ వరకు పారిశుద్ధ్య పరిరక్షణ పనులు






**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణకు ప్లాస్టిక్ నివారణకు మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం దెందులూరు మండలం సోమవరపు పాడు గ్రామం వద్ద దెందులూరు నియోజకవర్గం లో భాగంగా దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత. క్లస్టర్ ఇంచార్జ్ లు గారపాటి కొండయ్య చౌదరి, బొడ్డేటి మోహన్ బాబు, మాగంటి గిరిబాబు, మండల అధ్యక్షులు లావేటి శ్రీనివాసరావు నంబూరి నాగరాజు బొప్పన సుధా టిడిపి నాయకులు కార్యకర్తలు, కోటమ్మ సభ్యులు ప్రజాప్రతినిధులు పంచాయితీ రెవెన్యూ గృహ నిర్మాణ ఉపాధి హామీ వైద్య ఆరోగ్య అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతిని ఆధ్వర్యంలో సోమవరపుపాడు నుండి గోపన్నపాలెం వేగవరం సానిగూడెం అడ్డరోడ్డు గాలాయిగూడెం అక్కిరెడ్డిగూడెం జోగన్నపాలెం అడ్డరోడ్డు మొండూరు వేగివాడ వరకు రోడ్డుకి ఇరువైపులా చెత్తాచెదారం వ్యర్థాలు పేపర్లను టాక్టర్లు ఆటోలలో వేసి తొలగించే పనులను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్వయంగా ఉదయం నుండి సాయంత్రం వరకు పారిశుద్ధ్య పరిరక్షణ పనులలో స్వయంగా పాల్గొని పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు. సంపంగి వేణుగోపాల తిలక్. నాలుగు మండల్ నాయకులు పెద్ద ఎత్తున స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా సోమవరప్పాడు వద్ద నుంచి వేగివాడ వరకు భారీ స్థాయిలో రహదారి శుభ్రత కార్యక్రమం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు







**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** రేపు ఉదయం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటలకు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ప్రియతమ నాయకులు దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ చేతుల మీదగా కేక్ కటింగ్ మరియు విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెను బోయిన మహేష్ యాదవ్ తెలిపారు

## భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి

**బాపట్ల - నవభూమి :** భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కలెక్టరేట్ ఏవో సీతారత్నం తెలిపారు.కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.మన చుట్టూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పేరుతో పరిశుభ్రత కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.వ్యర్థాలు,పిచ్చి మొక్కలను తొలగించాలని ఆమె చెప్పారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని ఉద్యోగులు పాల్గొని వ్యర్థాలను తొలగించారు.పిచ్చి మొక్కలను పెరికివేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు షేక్ షఫీ,సతీష్,సంధ్యశ్రీ,కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల ఉద్యోగులంతా పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
ఆదివారం
20 మార్చి 2025



# పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**అనంతపురం ఏప్రిల్ 19 నవభూమి** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వచ్ఛత హి సేవ ,స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతి మూడవ శనివారం తలపెట్టిన కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణము నందు,డి.ఎం. అండ్ హెచ్.ఓ డాక్టర్ ఈ బి దేవి. , సిబ్బంది ఆవరణ ము నందు ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తీసివేసి శుభ్రపరచడం జరిగింది.ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యతని పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందని తెలియపరిచారు పరిసరాలు పరిశుభ్రత వల్ల అంటువ్యాధులతో పాటు అనేక రకాలైన వ్యాధులు నివారించవచ్చని అలాగే దోమల నివారణసాధ్యపడుతుందని దోమల వల్ల వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చని తెలియపరిచారు .స్వచ్ఛమైన నీరు గాలి, వాతావరణం మానవుని ఆరోగ్యానికి మూలమని తెలియపరిచారు.అలాగే జిల్లా వ్యాపితంగా వున్నఅన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్న దని ఒక ప్రకటనలో తెలియాజేశారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ నారాయణస్వామి , ఏవో గిరిజ మనోహర్ రావు,డెమో త్యాగరాజు, శీనివాసులు, కార్యాలయం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**బాపట్ల -నవభూమి :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె. సుభాషిణి తెలిపారు.స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది.స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని అధికారులు,ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం పదిలమని చెప్పారు.కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజలలో బాధ్యతను పెంచడానికి స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.కృష్ణమోహన్,సీనియర్ అసిస్టెంట్ పద్మావతి,ఇందిరా,శివ,అంజమ్మ సుబ్బారావు దేవ కుమారి పాల్గొన్నారు.

## చంద్రబాబుకు సరిలేరు.. ఇంకెవ్వరు

### సిబిఎన్ కామన్ డిపి పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం ఏప్రిల్ 19 నవభూమి** ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ దేశంలో సరివచ్చే వారు ఇంకెవ్వరు లేరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో టిడిపి వాల్మీకి సాధికారత స్టేట్ డైరెక్టర్ మణి రవి ఆధ్వర్యంలో సిబిఎన్ కామన్ డిపి పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి టిడిపి నాయకులతో కలిసి ఈ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టీడీపీ కార్యాలయంలో సీబీఎన్ జన్మదిన వేడుకల సంబరం ప్రారంభమైనట్టు కనిపించింది. అనంతరం ఈ డీపీని ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. 75 ఏళ్ల తన జీవిత ప్రయాణంలో 47 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో రాష్ట్ర అభివృద్ధికి, భావితరాల బంగారు.భవిష్యత్ కోసం శ్రమిస్తున్న నిరంతర శ్రామికుడు అన్న కొటేషన్ తో దీనిని తయారు చేశారు. అలాగే చంద్రబాబు రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన వినూత్న కార్యక్రమాల పేర్లను ఇందులో రాశారు. సీఎం చంద్రబాబు చేపట్టిన ప్రతి పథకం ఒక సంచలనమని ఆయన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి, రాష్ట్రాభివృద్ధికి ఎంతో పరితపించారన్నారు. ఆదివారం రోజు ఆయన జన్మదిన వేడుకల్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, వడ్డే వెంకటేష్, ఈడిగా నాగభూషణం, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెంలో పెట్రోల్ బంక్‌లో వేసవికాలం కావడంతో కష్టమర్ల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను వైయస్సార్‌సిపి బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ డిప్యూటీ స్పీకర్,మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి శనివారం ప్రారంభించారు. కష్టమర్లకు,నాయకులకు కోన మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ మేనేజింగ్ డ్కెరెక్టర్ పేరాల వెంకట సురేష్,వైయస్సార్‌సిపి కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు,వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు,వైయస్సార్ సిపి జిల్లా కార్యదర్శి మందపాటి పరమానందకుమార్,వైఎస్ఆర్ సీపీ బాపట్ల నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు ఆట్ల నాగేశ్వర్‌రెడ్డి,బాపట్ల నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు,పెదపులుగువారిపాలెం సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి,బాపట్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్,గణపవరం సర్పంచ్ దేవరకొండ అంకమ్మ,ఎంపీటీసీ ఎస్.కె ఆసిఫ్,కో ఆప్షన్ సభ్యుడు ఎండి అమీర్ బేగ్,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల – నవభూమి :** సర్దార్ గౌతు లచ్చున్న వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం లోని చీల్ రోడ్ సెంటర్లో ఉన్న వారి విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి,బావుడా చైర్మన్ చిలకల రాజశేఖర్ బాబు,నియోజకవర్గ సమన్వయకర్త నామల వెంకట శివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, తెలుగదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ఈ-వేస్ట్ సేకరణపై ప్రతి ఒక్కరూ

# అవగాహన కలిగి ఉండాలి

- 75 ఏళ్లలో 25 ఏళ్ల యువకుడిలా చంద్రబాబు ఆలోచనలు.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- ప్రజల సహకారంతోనే స్వచ్ఛ అనంత సాధ్యం : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- నగరంలో ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ







**అనంతపురం, ఏప్రిల్ 19 నవభూమి** ఈ-వేస్ట్ సేకరణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముందు వరుసలో నిలుద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నగరంలో పెద్ద ఎత్తు చేపట్టగా, ముందుగా నగరంలో స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు నివాళులర్పించి.. మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈవేస్ట్ సేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అక్కడే మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం బాగా పెరిగిందని.. అయితే అందులో మరమ్మతులు వచ్చిన వాటిని వృథాగా పడేస్తున్నారన్నారు. ఇలాంటి వస్తువుల్ని సేకరించి.. వాటిలో విలువైన పరికరాల్ని మళ్లీ ఉపయోగించేలా ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. దీనిపై ఎస్.ఎస్.జిలు, సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఫిబ్రవరి నెలలో 2వ స్థానంలో, మార్చి నెలలో 7వ స్థానంలో నిలిచామన్నారు. వచ్చే నెలలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పట్టణ ప్రాంతాల్లో కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే ప్రతి మండల కేంద్రంలో, 10 వేల జనాభా ఉన్న పంచాయతీ కేంద్రాల్లో ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయాలు చేసే దుకాణాలు, మరమ్మతు కేంద్రాల నుంచి ఈ వేస్ట్ సేకరిస్తామన్నారు. వీటిన్నింటినీ హిందూపురం ప్రాంతంలోని ఒక కంపెనీకి తరలిస్తున్నట్టు చెప్పారు.అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఈ వేస్ట్ సేకరించాలన్న ఆలోచన గతంలో ఎవరికి రాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో వినూత్నంగా ఆలోచించి.. 75 ఏళ్లలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... 25 ఏళ్ల యువకుడిలా ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఆర్ఆర్ విధానంలో తీసుకెళ్తున్నారన్నారు. రీసైకిల్, రీ ప్రాసెస్, రీ యూజ్ విధానాన్ని ఆయన చేపడుతున్నారన్నారు. దీనిపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అనంతపురం గతంలో రెండు మూడు స్థానాల్లో నిలిచిందని... ఇప్పుడు మొదటి స్థానంలో నిలిచేందుకు.. ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. కేవలం మున్సిపల్ సిబ్బంది మాత్రమే శ్రమిస్తే సరిపోదని... దీనికి ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలన్నారు. గతంకి ఇప్పటికీ నగరంలో చాలా తేడా కనిపిస్తోందన్నారు. ఇప్పటికే 40 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టినట్లు తెలిపారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంకలకు ప్రొటెక్షన్ వాల్స్ వస్తాయన్నారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని... డంపింగ్ యార్డ్ ను మరోచోటికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి వినూత్నంగా ఆలోచించి ఈ వేస్ట్ సేకరణ చేపట్టారన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ప్రజల సహకారం ఉంటేనే స్వచ్ఛ అనంతను మనం చూడగలుగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, నగరపాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఆర్డీ, కార్పొరేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

# జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

- మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
- రక్తదానం చేయడానికి ఉప్పొంగిన అభిమానం.. తరలివచ్చిన అభిమానగణం

**నెల్లూరు,ఏప్రిల్ 19,(నవభూమి)::**నెల్లూరు ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆరాధ్య దైవం,సేవామూర్తి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో వైభవంగా జరిగింది. విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదానం దిగ్విజయంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత విపిఆర్ కోసం రక్తదానం చేసేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గం నుంచి భారీస్థాయిలో నాయకులు,కార్యకర్తలు, యువకులు ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాలుపంచుకున్నారు.అభిమాన నాయకుడి పుట్టిన రోజు చిరకాలం గుర్తుండిపోయేలా చేశారు.ఈ రక్తదాన శిబిరంలో ప్రముఖ రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రభుత్వ సర్వజనాసుపత్రి, నోవా బ్లడ్ బ్యాంక్, నారాయణ హాస్పిటల్స్ ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.ఎంపీ వేమిరెడ్డిపై ఉన్న అభిమానంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.దాదాపు ఒకరోజే 1260 యూనిట్ల రక్తం సేకరించారు.జిల్లాలో ఇదో రికార్డు.గత రికార్డులను బద్దలు చేస్తూ ఒక జాతరను తలపిస్తూ ఈ మెగా రక్తదానం శిబిరం జరిగింది.యువతే కాదు.. నేతలు కూడా రక్తదానం చేసేందుకు క్యూ కట్టారు. టీడీపీ ముఖ్య నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి,ఇంతా మల్లారెడ్డి, వీరేంద్ర నాయుడు,గుడి హరిరెడ్డి,జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడుతో పాటు ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి స్వయంగా రక్తదాన శిబిరంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా రక్తదానం చేసినవారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు.సాధారణంగా ఎండాకాలంలో బ్లడ్ క్యాంపులు నిర్వహించడం తక్కువ.అలాంటి నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించిన బ్లడ్ క్యాంపుకు భారీగా యువత నేతలు తరలివచ్చారు.అందుకు తగ్గట్టుగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూర్చారు.ఫైర్ ఇంజన్ మెడికల్ క్యాంపు, డాక్టర్లు సిబ్బందిని అందుబాటులో ఉంచారు.ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వేమిరెడ్డి లాంటి వ్యక్తి జిల్లాలో ఉండటం అదృష్టమని, అలాంటి వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని,ఆయన సేవలు మరింత కాలం కొనసాగాలని వారు ఆకాంక్షించారు.ఇంత భారీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలను అందించిన ప్రతి ఒక్కరికీ విపిఆర్









అభిమానులు,నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేమిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## గర్భిణీ స్త్రీలు మంచి పోషక ఆహారం తీసుకోండి

### బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### బాలింతలకు, గర్భిణి స్త్రీలకు పోషకాహారం అందిస్తాం

### అంగన్వాడి వర్కర్స్ సులోచన



**మర్రిపాడు, (నవభూమి)** మండల పరిధిలోని డి. సి పల్లి సెక్టార్ పొంగూరు గ్రామంలోని మెయిన్ ఎస్సి అంగన్వాడి కేంద్రంలో అనంతసాగరం ఐ.సి.డి.ఎస్ ఎం.పద్మావతి ఆదేశాలు మేరకు పొంగూరు అంగన్వాడి వర్కర్స్ సులోచన ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ సులోచన మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలో పోషక ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించడమే పోషన్ పక్వాడ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఆమె తెలియజేశారు అంతేకాకుండా గర్భిణీలు తక్కువ ఖర్చులో మనకు అందుబాటులో ఉన్న పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. పాలు,గుడ్లు, ఆకు కూరలు లాంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉండడమే కాకుండా అలాగే గర్భిణీ లకు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ ధనమ్మ,అంగన్వాడి ఆయా సుబ్బమ్మ, వెంకటమ్మ,చిన్నపిల్లలు తల్లులు బాలింతలు, గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఏప్రిల్ 19 నవభూమి** అనంతపురం నగరంలోని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం ప్రజలు, అధికారులు, నాయకులు తమ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలని, ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజల్లో గ్రామం నుంచి నగరాల వరకు పరిశుభ్రతను పాటించి, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని, ప్రతి గ్రామం నుంచి నగరం వరకు శుభ్రంగా ఉంచడం వల్ల మన దేశానికి మంచి పేరు వస్తుందని భారత ప్రధాని , ముఖ్యమంత్రి ఆశయమని కావున ప్రతి ఒక్కరూ నెలలో ఒక్కరోజు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి సమయం కేటాయించాలని అనంతపురం ఎంపీ తెలియజేశారు.అందరి చేత స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞను నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. మున్సిపల్ కార్యాలయంలో ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసి, మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ , నగర పాలక మేయర్ వసీం డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్యజిల్లా ప్రజా పరిషత్ సీఈఓ , జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్, స్థానిక నాయకులు కార్యకర్తలు, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎంహెచ్ డా. ఈబి దేవి

**అనంతపురం ఏప్రిల్ 19 నవభూమి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు భాగం నందు ఏర్పాటుచేసిన చలివేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ .బి. దేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా నందు ఎండ తీవ్రత అధికంగా వున్నదని కావున ప్రజలు కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని, పలుచని కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని, మిట్ట మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్యలో ఎండలో తిరగకుండాఉండాలని ,తెలిపారు. అదేవిధంగా మంచి నీటిని ఎక్కువగా తాగాలని, మజ్జిగను కూడా ఎక్కువగా తీసుకోవాలని, మనం నివసించే గది ఉష్ణోగ్రతలను కూడా తగ్గించుకోవాలని తెలిపారు. అదేవిధంగా వడదెబ్బకు గురైన వ్యక్తికి చల్లని గాలి అందేలా చూడాలని , దుస్తులు వదులు చేయాలని తెలిపారు. బాధితుడిని సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలని అన్నారు. సాధారణంగా మార్చి నుండి జూన్ మధ్యకాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు,డిప్యూటీ డెమో త్యాగరాజు కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ బాబు,విజయ భాస్కర్ రెడ్డి,పవన్ కుమార్ కార్యాలయం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ
ఆదివారం
20 మార్చి 2025

# జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి,ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ,అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్,ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్,ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది అందరు కలిసి పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని,భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు,పోలీస్ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. స్టేషన్లు,కార్యాలయాలను శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో ఉండే చెత్తా చెదారం,పిచ్చి మొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.



## బాపట్లలో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ




**బాపట్ల - నవభూమి :** ఈస్టర్ పండుగను పురస్కరించుకొని బాపట్లలో ఉన్న అన్ని సంఘాల పాస్టర్లు,ఎఫ్.డబ్ల్యు కోల్ ఆధ్వర్యంలో ఆరాధన టీమ్ వారు ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం బాపట్లలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమన్ని కోల్,మేజర్ వి. యేసుపాదం,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని,ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని,సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు.రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.సూర్యలంక ఇండెన్ గ్యాస్ గూడెం వద్ద నుంచి ప్రారంభమై విజయలక్ష్మిపురం మీదుగా కొత్తపేట,దగ్గుమల్లివారిపాలెం,విలియమ్ బూత్,అంబేద్కర్ సర్కిల్,గడియార స్తంభం సెంటర్,పాత బస్టాండ్,చీల్ రోడ్డు సెంటర్, టీచర్స్ కాలనీ వరకు చేరుకుని తిరిగి సిబిజడ్ చర్చ్ వద్ద ముగించారు.ఈ కార్యక్రమంలో కాగిత వరప్రసాద్,గేరా బెనర్జీ మినన్,గేరా మణి భూషణ్ జాన్,చెల్లి అశోక్,బాపట్ల జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జంగం ప్రవీణ్,జోగి నోవహు,గుడపాటి జాన్ వెస్లీ,పవిత్ర కుమార్,గుమ్మడి ఆనంద్ బాబు,బెన్నీ టీమ్ షాలేం రాజు,చేతన్,మిల్కీ,దయాకర్ యూత్ పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని బెస్తపాలెంలో కోదండ రామాలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని అన్నవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,చాపా సోమయ్య శేషు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేదరమెట్లలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**10 లక్షలు విలువైన 126 గ్రాముల బంగారపు గొలుసులు, రెండు బైకులు స్వాధీనం**

**నిందితుల వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి మోయిన్**

**మేదరమెట్ల, ఏప్రిల్ 19 (నవభూమి)** మేదరమెట్ల లోని అద్దంకి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో చీరాల డి.ఎస్.పి మహమ్మద్ మోయిన్ పత్రిక సమావేశం నిర్వహించారు. సందర్భంగా మేదరమెట్ల, ప్రకాశం జిల్లాలో పలు ప్రాంతాలలో బంగారు గొలుసులను చాకచక్యంగా అపహరిస్తున్న అంత రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. నిందితుడు ప్రకాశం జిల్లా ఈతముక్కలకు చెందిన ఏడుకొండలు (29) ఆషీద్ (20) అని తెలిపారు. వీరు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, చెడు వ్యసనాలకు బానిసలై, చైన్ స్నాచింగ్ పాల్పడుతున్నట్లు తెలిపారు. గతంలో నిందితులు చీమకుర్తి, టంగుటూరు, కొత్తపట్నం, ఒంగోలు 1, 2 పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేశారని డి.ఎస్.పి తెలిపారు. వీరి వద్దనుండి 120 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. వీటి విలువ సుమారుగా 10 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. నిందితులని చాకచక్యంగా అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన అద్దంకి రూరల్ సిఐ మల్లికార్జునరావు, మేదరమట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, కొరిశపాడు ఎస్సై సురేష్, పంగులూరు ఎస్సై వినోద్ బాబు, కానిస్టేబుల్ తిరుపాల్ రెడ్డి, సురేష్, రమేష్ లను డీఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీరికి రివార్డును ప్రకటించి అందజేశారు.





## వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో పండగలా

# విపిఆర్ జన్మదిన వేడుకలు

- నగరవ్యాప్తంగా భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాలు
- విపిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వినోద్‌రెడ్డి

**నెల్లూరు,ఏప్రిల్ 19,(నవభూమి)::** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి వేమిరెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు.తొలిగా మూలాపేట అలంకార్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అనంతరం వీఆర్సి సెంటర్లో మైనార్టీ నాయకులతో కలిసి స్థానికులకు అన్నదానం చేశారు.విఆర్ సి సెంటర్ అనంతరం నర్తకి సెంటర్ చేరుకున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి,ఇతర నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు స్వయంగా భోజనం వడ్డించారు.అనంతరం బాలాజీ నగర్ పూలే బొమ్మ సమీపంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వినోద్ రెడ్డి.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.భారీ కేకు కట్ చేసి స్థానికులకు అందించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. వేలాది మందికి అన్నదానం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని.ఎంపీ వేమిరెడ్డి నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో భాగస్వాములైన నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో అనేక మంది రాజకీయ నాయకులు ఉన్నారని,నిస్వార్థంగా సేవ చేసే నాయకుడు మాత్రం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 160 వాటర్ ప్లాంట్లు,పేద విద్యార్థుల కోసం ఉచితంగా విపిఆర్ విద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు వంటి అనేక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజలకు అండగా నిలిచారన్నారు.జిల్లాలో దివ్యాంగులకు అండగా నిలిచేందుకు 40వేల





రూపాయలు విలువ చేసే ట్రై సైకిల్స్ అందిస్తూ వారికి భరోసా ఇచ్చారన్నారు. పోలీసు వ్యవస్థకు కూడా సొంత నిధులతో వెహికల్స్ అందించిన ఘనత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికే దక్కిందన్నారు.మహెూన్నతమైన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కులమతాలకు అతీతంగా సేవ చేసే ఏకైక ప్రజానేత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉడాలి సూర్యనారాయణ,పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, సిద్దు సుబ్బారెడ్డి,శిరీష రెడ్డి,సునంద,కుసుమ, ఝాన్సీ,శ్రీకాంత్,ఫజల్,జాఫర్, ముజ్జు,ముజాఫర్, అంచెల సారథి,భార్గవ్,కనకేశ్వరరావు,హేమంత్, తిరుమల,సాయి,కుక్కా ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## సాగరతీరంలో విన్నూత్నంగా విపిఆర్ జన్మదిన వేడుకలు






**నెల్లూరు,ఏప్రిల్ 19,(నవభూమి)::** తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలం మైపాడు సాగర తీరంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మైపాడు సముద్ర తీరం హ్యాపీ బర్త్ డే విపిఆర్ సార్.. అన్న నినాదాలతో ప్రతిధ్వనించింది.మత్స్యకారులు సాగర కెరటాల మధ్య హ్యాపీ బర్త్ సార్ అంటూ పడవల పై నినాదాలు చేస్తూ తమ అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా మత్స్యకారులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మనసున్న మాహారాజుగా కీర్తించారు.విపిఆర్ అంటేనే విజయానికి సంకేతమని ఆయన ఎక్కడుంటే అక్కడ విజయం వుంటుందన్నారు.సేవకు మారుపేరైన ఎంపి వేమిరెడ్డి గంగమ్మ ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పార్లమెంటులో మత్స్యకారుల సమస్యలను ప్రస్తావించి మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఆయన సేవలను కొనియాడారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారధ్యంలో రానున్న ఐదేళ్లలో మైపాడు బీచ్ మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ కుల దైవం గంగమ్మ దీవెనలతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు భవిషత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద

# త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టాలి



**అనంతపురం, ఏప్రిల్ 19 నవభూమి** ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద ఆయా గ్రామాల్లో త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద డిఎల్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను అందజేయాలన్నారు. గుంతకల్లు మండలం గుండాల తాండా, వజ్రకరూరు మండలం వెంకటపల్లి పెద్ద తాండా, వెంకటం పల్లి చిన్న తాండా, సింగనమల మండలం నాగులగుడ్డం తాండాలలో ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో పిఎంఎవై పథకం కింద గృహాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని, పంచాయతీ రాజ్ కింద ఆయా గ్రామాల్లో సిసి రోడ్లను గుర్తించి ఉపాధి హామీ కింద అంచనాలను తయారు చేసి ఆమోదం తీసుకోవాలని, విద్యుత్ శాఖ కింద గిరిజన కుటుంబాలకు రూఫ్ టాప్ క్రింద సోలార్ తో విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేసుకోవాలని, ఆయా గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ క్రింద మంజూరైన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని, అమెనియా టెస్ట్ లు పూర్తి కాని వారికి కిట్స్ సరిఫరా చేసిన వెంటనే స్క్రీనింగ్ టెస్ట్ చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ కార్డులు పెండింగ్ లేకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద అర్హతలతో గుర్తించబడిన వారికి గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలకు మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని, ఆయా గ్రామాల్లో సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఆయా గ్రామాల్లో ఎన్ఎల్ఎం, పిఎంఈజిపి కింద గిరిజన లబ్ధిదారులకు గొర్రెలు మరియు మేకల పెంపకం కోసం బ్యాంకు వారి సహకారంతో రుణాలు మంజూరు చేయాలని, నిరుద్యోగ యువతీ యువకులకు టైలరింగ్, కంప్యూటర్ బేసిక్ ,ఎలక్ట్రీషియన్, సంబంధిత శిక్షణ ఇవ్వాలని, ఆయా శాఖల కింద చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



## ఈ వేస్ట్ కలెక్సన్ సెంటర్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు




**మాడుగుల ఏప్రిల్ 19 నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ప్రారంభించారు.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో భాగంగా ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను శనివారం ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో వివిధ పనికి రాని వస్తువులను సేకరించారు.ప్రతి నెల మూడవ శనివారం అన్ని చోట్లా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ డివాస్ కార్యక్రమం చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రత్యేక పారి శుద్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## స్లాట్ సక్సెస్

**(ఏలూరు- నవభూమి :** భూములు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం గంటలు, రోజుల తరబడి తిరిగే విధా నానికి స్లాట్ బుకింగ్ విధానంతో తెరపడిం ది. ఏలూరు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం లో ఈనెల 4న ప్రయోగాత్మకంగా అమలు చేసిన స్లాట్ బుకింగ్ విధానం సక్సెస్ కావ డంతో కేవలం రెండు వారాల వ్యవధిలోనే జిల్లాలోని మిగిలిన 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని ఈనెల 26 నుంచి అమలు చేయనున్నారు.ఏలూరులోని జిల్లా రిజిస్ట్రార్ కార్యా లయంలో ఈనెల 4వ తేదీన ప్రయోగా త్మకంగా ప్రారంభించిన రోజునే 16 రిజి స్ట్రేషన్లు చేశారు. స్లాట్ బుకింగ్ విధానం లో సమయ పాలన పాటిస్తున్నారు. ఉద యం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య రిజిస్ట్రేషన్లు చేయను న్నారు. అధికారుల గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు మొత్తం రెండు వారాల వ్యవధిలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో 319 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ. 2 కోట్ల 53 లక్షల 30 వేల ఆదాయం జమ అయ్యింది. ఈ విధానంలో దళారుల వ్యవస్థకు చెక్ పడింది. అన్ని రికార్డులు పారదర్శకంగా ఉంటే గంటలోనే రిజిస్ట్రేష న్లు పూర్తవుతుండటంతో కక్షిదారులకు రూ.వేలల్లోనే అదనపు ఖర్చులు మిగులు తున్నాయి.రెండు వారాల వ్యవధిలోనే జిల్లా అంతటా అమలు తాజాగా మిగిలిన 11 కేంద్రాలైన భీమడోలు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, పోలవరం, గణపవరం, వట్లూరు, కైకలూరు, మండవల్లి, ముదినే పల్లి, నూజివీడు రెండు వారాల వ్యవధిలో నే స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయ నుండడంతో అక్కడ కక్షిదారుల కష్టాలు తీరినట్టే. కక్షిదారులు ఎప్పుడు కావాలంటే అప్పుడు అన్ని డాక్యుమెంట్లు సిద్ధంగా ఉండి స్లాట్ బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవచ్చు. ఆస్తుల వివరాలు నమోదు చేసుకున్న తర్వాత ఐడీ వస్తుంది. దాని ఆధారంగా అనుకూల మైన సమయాన్ని నిర్ణయించుకోవచ్చు. అవగాహన లేకపోతే మీ సేవ కేంద్రం, దస్తావేజు లేఖరుల ద్వారా నమోదు చేసుకోవచ్చు. అనుకోని అనివార్య కార ణాలతో ఎంచుకున్న సమయంలో కక్షి దారులు రిజిస్ట్రేషన్ కోసం హాజరు కా లేకపోతే ఆందోళన చెందాల్సిన పనిలే దు. పాత ఐడీతోనే ఎప్పుడైనా చేసుకునే వెసులుబాటు కల్పించారు. అవసరమైన పత్రాలన్నీ సిద్ధం చేసుకుంటే ఆ సమ యానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ కొత్త విధానంపై జిల్లావ్యాప్తంగా సంబంధిత అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున కక్షిదారులకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు.

# ప్రజలకు మనమంతా ఆదర్శంగా నిలబడాలి

- సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**దెందులూరు ఏప్రిల్ 19 నవభూమి** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం దెందులూరు నియోజకవర్గంలో జరిగిన రహదారి శు భ్రత కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన దెందులూరు మండలం పరిధిలోని సచివాలయ సిబ్బందిని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.గోపన్నపాలెంలోని ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో జరిగిన సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఈరోజు జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గంలోని ఎంతోమంది







ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కూడా చెత్త సేకరణలో పాల్గొని ఎంతో అంకితభావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, ముఖ్యంగా దెందులూరు మండలానికి చెందిన నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పనితీరు ప్రత్యేకంగా అభినందనీయమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. ఇదే విధంగా ప్రజా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అంతా కూడా సమన్వయంతో దెందులూరు నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలని, మనం చేసే పనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవుతారని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడా కూడా చెత్త తిరిగి పేరుకుపోకుండా ఉండడానికి స్థానిక హెూటల్లకు, షాపులు, నిర్వాహకులకు ప్రతి ఒక్కరికి కూడా చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవడం పై పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), ఎమ్మార్వో సుమతి . గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ . ఏనుగు కేబుల్ శీను. చమ్మలమూడి రాము. కోలాంటి భవాని ప్రసాద్. బోర్ర చందు . బజారు గణేష్. కొండేటి హనుమంతు లువురు కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవభూమి

www.navabhoomi.in

7 | విజయవాడ
ఆదివారం
20 । మార్చి 2025




## తూతూ మంత్రంగా..

**దెందులూరు, - నవభూమి :** వైసీపీ ప్రభుత్వం గుండేరు వాగు మరమ్మతు పనులను తూతూ మంత్రంగా చేయడం వల్ల సాగునీరు సాఫీగా కాల్వలో వెళ్లడం లేదని రైతులు వాపోతున్నారు. వాగులో తూడు,పిచ్చి మొక్కలు పెరగడంతో సాగునీరు కాల్వ ద్వారా కిందకు సక్రమంగా వెళ్లే అవకాశం లేకుండా పోయింది. ఇరిగేషన్ అధికారులకు ముందుచూపు లేక పోవడంతో సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది సెప్టెంబరులో కురిసిన వర్షాలకు జోగన్న పాలెం సమీపంలో గుండేరు వాగులోకి భారీ గా వరద నీరు చేరడంతో దెందులూరు %-%సత్యనాయణ పురం వద్ద జాతీయ రహ దారి పైకి వరద నీరు పొంగింది. వాహనాల రాకపోకలు నిలిచి పోయా యి. ఈ ఏడాది పంటలకు సక్రమంగా సాగునీరు అందలేదు. లింగపాలెం మండలం కె.గోకవరంలో గుండేరు వాగు ప్రారంభమై కామవరపుకోట కళ్ల చెరువు దగ్గర నుంచి పెదవేగి మండలం మండూరు మీదుగా జోగన్నపాలెం కనక దుర్గమ్మగుడి సమీపంలోని రెగ్యులేటర్ నుంచి గంగన్నగూడెం, దెందు లూరు,శ్రీరామవరం పరిధిలోని సత్యనారా యణపురం వరకు చెరువులను నింపు తుంది. మిగులు జలాలు జాతీయ రహదారి కింద నుంచి ఏలూరు గోదావరి కాల్వ దాటి అండర్ కెనాల్ ద్వారా కొల్లేరులో కలుస్తాయి.

## తాగునీటికి కటకట . . !





**కాశినాయన ఏప్రిల్ 19 (నవభూమి)** మండలంలోని గొంటువారి పల్లె, వరికుంట్ల గ్రామాలలో తాగునీటికి ప్రజలు త్రీవ ఇబ్బందలు పడుతున్నారు. తాగునీటి బోర్లు పనిచేయకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గొంటువారి పల్లె గ్రామంలో తాగునీటి బోర్లకు నీరు సరిగా రాకపోవడంతో వచ్చిన కొద్ది నీళ్లు ఎప్పుడు వస్తాయో తెలియక కులాయిలు దగ్గర మహిళలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు కురవకపోవడంతో నీటిని సరఫరా చేసే బోర్లు దాదాపు అడుగండటంతో నీటి ఎద్దడి తారస్థాయికి చేరింది. వరికుంట్ల గ్రామములో డంపింగ్ యార్డ్ కు వెళ్ళే దారిలో ఉన్న తాగు నీటి మోటర్ మరమ్మతు కోసం తీసుకొని వెళ్లి వారం రోజులు గడుస్తున్న ఇప్పటికీ మరమ్మతు చేయకపోవడంతో సంబంధిత చాకలి వీధి ప్రజలు నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.తాగు నీటి మోటర్ మరమ్మతు చెయ్యాలని అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొందరగా మరమ్మతు చేసి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై వరికుంట్ల గ్రామ పంచాయితీ సెక్రటరీ ఖాసిం పీర ను వివరణ కోరగా గ్రామములో డంపింగ్ యార్డు దారిలో రెండు బోర్లు ఉన్నాయి. ఒకటి హిందూ స్మశానం దగర మరియు అదే సమీపంలోనే మరొకటి ఉన్నాయి. తాగునీటి సమస్య లేకుండా ముందస్తుగానే హిందూ స్మశానం దగ్గర ఉన్న బోర్ ను కూడా గ్రామంలోకి పైప్ లైన్ చేయడం జరిగింది. కానీ మరొక తాగునీటి పథకం కు మోటర్ మరమ్మతు పనులు కోసం మెకానిక్ దగ్గరకు పంపించాము 3 రోజుల్లో మరమ్మతు చేస్తాము. ఈలోపు చాకలి వీధి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తాం అని తెలిపారు

## చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్




**బాపట్ల - నవభూమి :** చెడు వ్యసనాలకు విలాసాలకు బానిసల్కె సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో వరసగా చ్కెన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇరువురిని మేదరమేట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. మేదరమేట్లలో చీరాల డీఎస్పీ మోయిన్ శనివారం మీడియాకు వివరాలు వెల్లడిరచారు. ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంకు చెందిన నిందితులు దర్సనాల ఏడుకొండలు, షేక్ ఆషిద్ ఇరువురు స్నేహితులు. వీరు విలాసవంతమైన జీవితంతో పాటు బెట్టింగులు, చెడు వ్యసనాలకు బానిసల్కె వారి ఖర్చుల కోసం చ్కెన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, తిమ్మనపాలెం గ్రామం, ఒంగోలు పట్టణం, కొనకనమిట్ల, చినమనగుండం గ్రామంలోని మహిళలను బ్కెక్‌పై వెంబడిస్తూ అదును చూసుకొని మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లారు.గతంలో దర్సనాల ఏడుకొండలు పై చీమకుర్తి, టంగుటూరు పోలీస్ స్టేషన్లో 4 దొంగతనం కేసులు, షేక్. ఆషిద్ పై కొత్తపట్నం, ఒంగోలు 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ లలో రెండు కేసులలో నిందితులుగా ఉన్నారు. జిల్లాఓ వరుస చ్కెన్ స్నాచింగ్ కేసులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి సవాలుగా తీసుకొని చీరాల డిఎస్పి మోయిన్ ఆధ్వర్యంలో నేతృత్వంలో అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, కొరిశపాడు ఎస్సై సురేష్, జె. పంగులూరు ఎస్సై వినోద్ బాబు అద్దంకి రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని చ్కెన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముద్దాయిల ఆచూకీ కోసం విస్తృతంగా గాలించారు. శనివారం కచ్చితమైన సమాచారం మేరకు మేదరమెట్ల గ్రామం వై-జంక్షన్ దగ్గరలో మేదరమెట్ల ఎస్సై ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశారన్నారు. చ్కెన్ స్నాచింగ్ లకు పాల్పడిన 126 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటుగా ద్విచక్ర వాహనాలను ముద్దాయిల వద్ద నుండి స్వాధీనపరుచుకొన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## టీడీపీ కార్యాలయంపై రాళ్లదాడి

**నందిగామ - నవభూమి :** నందిగామలోని రైతుపేట టీడీపీ కార్యాలయంపై శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లదాడి చేశారు. దీంతో కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సీఐ లచ్చునాయుడు విచారణ చేపట్టారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అకతాయిల పనా.. లేక రాజకీయ కోణంలో జరిగిందా అని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.



### రామాపురం బీచ్ రాబోయే రోజుల్లో

# గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది

◆ రాష్ట్ర ఇంటర్మీడియ ట్ బోర్డు కమిషనర్,బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల












**బాపట్ల - నవభూమి :** రామాపురం బీచ్ రాబోయే రోజుల్లో గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఇంటర్మీడియ ట్ బోర్డు కమిషనర్,బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు.శనివారం వేటపాలెం మండలం రామపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామాపురం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ చీరాల ప్రాంతంలోని బీచ్‌లు రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు ధీటుగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు.పర్యాటకుల సౌకర్యం కోసం రహదారులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.పర్యాటకులు సముద్ర స్నానాలు వెళ్ళినప్పుడు ప్రమాదాలు జరగకుండా రిసార్ట్స్ యజమానులు వారికి అవసరమైన సూచనలు ఇవ్వాలని అని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటిలోని చెత్తను మూడు రకాలుగా విభజించి వాటిని డిస్పోజ్ చేయాలన్నారు.- జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకుందన్నారు.రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇంట్లో వాడే చెత్తను 3 రకాలుగా విభజించి తడిచెత్త, పొడిచెత్త ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాలను విభజించి గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు.బీచ్ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు సముద్రంలోకి వెళ్లే ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై రిసార్ట్స్ యాజమాన్యం చెప్పాలన్నారు.బీచ్ ప్రాంతాలలో ప్రమాదాలు జరిగే చోట తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పర్యాటకు తెలిసే విధంగా నోటీస్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు.పర్యాటకులు సముద్రంలో లోతుకు వెళ్లకుండా ఫ్లాగ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు.బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.98 కోట్ల మంజూరు చేసిందన్నారు.రామాపురం బీచ్ అభివృద్ధి కోసం రూ.రెండు కోట్ల నిధులు మంజూరు చేస్తామని ఆయన సందర్భంగా చెప్పారు.రామాపురం బీచ్‌లో పర్యాటకులకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు,మరుగు దొడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.రామాపురం బీచ్ ప్రాంతంలో విరివిగా మొక్కలు పెంచాలని రిసార్ట్స్ యాజమాన్యం సహకరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.సముద్రం ఒడ్డున ఉన్నటువంటి చెట్లను తొలగిస్తే ఊరుకోమని ఆయన చెప్పారు. సముద్రం ఒడ్డున ఉన్నటువంటి సహజంగా ఉన్న చెట్లను ఎవరు కూడా తొలగించవద్దని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.పర్యాటకులు దేవుళ్ళుగా భావించి సేవలు అందిస్తే రిసార్ట్స్‌లు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు.- ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారన్నారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. చీరాల నియోజకవర్గంలో బీచ్‌లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇంట్లో వ్యర్థ పదార్థాలను ప్రతి ఒక్కరు కూడా మూడు రకాలుగా విభజించి వాటిని పంచాయతీ అధికారులకు అప్పగించాలని ఆయన ప్రజలకు చెప్పారు.ఈ సందర్భంగా రామాపురం బీచ్ ప్రాంతంలో అధికారులు ప్రజాప్రతినిధులు మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అధికారులు స్వయం సహాయక సంఘాల సభ్యులు,పారిశుద్ధ కార్మికులతో చేయించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జ్కెన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,డ్వామా ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ విజయలక్ష్మి,ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డ్కెరెక్టర్ జన్నేమ్మ,ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు,సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ నాగిరెడ్డి,చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్,చీరాల తహసీల్దార్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలో చదువు చెప్పే

# ఉపాధ్యాయున్ని అవమానించారు

◆ కూటమి ప్రభుత్వం వచ్చాకే ఉపాధ్యాయులకు గౌరవం దక్కింది ◆ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం ఏప్రిల్ 19 నవభూమి** గత ఐదేళ్ల వైసిపి పాలనలో చదువు చెప్పే ఉపాధ్యాయుడిని తీవ్రంగా అవమానించారని... కనీసం ఒక ఉపాధ్యాయున్ని.. ఉపాధ్యాయుడుగా చూడలేదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దగ్గుపాటిని ఘనంగా సన్మానించారు. నగరంలోని పలు పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు అప్ గ్రేడ్ చేయడం, 25 ఏళ్లుగా పోస్టులు మంజూరు కానీ పాఠశాలలకు ఉపాధ్యాయుల పోస్టులు వచ్చేలా చేయడంపై మున్సిపల్ ఉపాధ్యాయులు, టి.ఎన్.యు.ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పలు సమస్యల మీద ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే కావడంలో పరోక్షంగా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. వారు నాపై చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. అందుకే ప్రతి నెలలోనూ కొన్ని పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎవరూ పాఠశాలల్లో ఉన్న ఇబ్బందులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. తాను పాఠశాలలను సందర్శించినప్పుడు ఏడు పాఠశాలలను అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందన్న విషయం తన దృష్టికి తీసుకొచ్చారని నేను వెంటనే మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగానే ఐదు పాఠశాలలను అప్ గ్రేడ్ చేశారన్నారు. మరో రెండు పాఠశాలల్లో తగిన మౌలిక వసతులు కల్పించిన తర్వాత అప్ గ్రేడ్ చేస్తారన్నారు. మరోవైపు 25 ఏళ్లుగా ఎస్.కే.డి పాఠశాల ఆజాద్ నగర్ లోని పాఠశాలల్లో పోస్టులు మంజూరు కాలేదని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే పోస్టులు మంజూరు చేశారన్నారు. త్వరలోనే ప్రాథమిక పాఠశాలలను వేరుగాను, ఉన్నత పాఠశాలలను వేరుగా చేసే నిర్ణయం తీసుకుంటారని అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలను కూడా అందుబాటులోకి తీసుకొస్తారన్నారు. గత ఐదేళ్లలో ఉపాధ్యాయులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని కనీసం వారికున్న హక్కులను కూడా వినియోగించుకోలేకపోయారన్నారు . మంత్రి నారా లోకేష్ వచ్చిన తర్వాత ఉపాధ్యాయ దినోత్సవం రోజు ప్రత్యేకంగా వారికి అవార్డులు ఇచ్చి సత్కరించరన్నారు. వ్యక్తిగతంగా తనకు ఉపాధ్యాయులంటే ఎంతో గౌరవం ఉందని ఏ పాఠశాలలో అయినా పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు జరిగితే ఉపాధ్యాయులను సత్కరించి గౌరవిస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను, విన్నపాలను తీసుకువచ్చిన అన్ని అంశాలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని అలాగే మన జిల్లాలో కలెక్టర్ గా పనిచేసిన కోన శశిధర్ ఐఏఎస్ విద్యాశాఖలో కీలకంగా పని చేస్తున్నారని ఏ సమస్య ఉన్నా చిన్న వాట్సప్ సందేశం తోనే పరిష్కరిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా వాటిని పరిష్కరించేందుకు తాను ముందుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, టీఎన్ యుఎస్ జిల్లా అధ్యక్షులు జయ పాల్, రాష్ట్ర సహాధ్యక్షులు రామలింగప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి రమణ ప్రసాద్, ఎస్ టి యురాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, జనార్ధన్, నాగభూషణం నాయుడు , ఏపీ టి ఎఫ్ నాయకులు ఓబులేష్, పెద్దన్న నారాయణనాయక్, జయరాం నాయుడు, సామ్ కుమార్, భాగ్యరాజ్, గోవర్ధన్, గంగాధర్, యుగంధర్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, వెంకట రాముడు, శ్రీపతి, రాజన్న, నాగరాజు, గోవర్ధన్, విరుపాక్షి గౌడ్, రామానుజన్, శ్రీనివాసులు, రామకృష్ణ, రవి, ప్రభాకర్, నరసింహులు, శ్రీనివాసులు, వేణు, నౌషద్, ప్రదీప్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలూరులో బీహార్ సర్పంచ్‌ల బృందం

**పాణ్యం, - నవభూమి :** మండలంలోని కౌలూరు గ్రామాన్ని శుక్రవారం బీహార్ రాష్ట్ర సర్పంచ్‌లు సందర్శించారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వ్యవస్థపై అధ్యయనం చేయడానికి ఈ బృందం వచ్చినట్లు కౌలూరు సర్పంచ్ బాలయ్య తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళీశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పంచాయతీ వ్యవస్థ తీరుపై అధ్యయనం చేయడానికి బీహార్ నుంచి 35 మంది సర్పంచ్‌లు వచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా బృందం పంచాయతీ పరిపాలన విధానం, సిబ్బంది పనితీరు, పన్నుల వసూలు, చెత్త సంపద కేంద్రాల వినియోగం, తాగునీరు, పారిశుధ్యం, పంచాయతీ నిర్వహణ, ఆదాయ వ్యయాలు, ప్రభుత్వ సహకారం, సచివాలయం ద్వారా ప్రజా సేవలు వంటి వాటిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతిని?ధి నాగేశ్వరరావు ఎంపీటీసీ భాస్కరరెడ్డి,




పంచాయతీ కార్యదర్శి రాధ, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ తప్పనిసరి

### పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు





**కాశినాయన ఏప్రిల్ 19 (నవభూమి)** ద్విచక్ర వాహనాలు నడిపితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు అన్నారు. త్వరలో పట్టణంలోని మలకత్తువ వద్ద శనివారం వాహనదారులకు, యువతకు , రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డుపైకి ద్విచక్ర వాహనాలు వస్తే తప్పనిసరిగా హెల్మెట్ తోనే రావాలని అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ తో పాటు లైసెన్సు , ఆర్సి, ఇన్సూరెన్స్ , పొల్యూషన్ , వాహన దృవపత్రాలు తప్పనిసరిగా ఉండవలెను. మితిమీరిన వేగంతో వెళ్లరాదన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వరాదన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదన్నారు. తాగి వాహనం నడిపితే గతంలో రూ 100/ జరిమానా ఉండగా కొత్త చట్టపకారం రూ 1,000/ కు పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్‌శాఖ ద్వారా వేతనాలు చెల్లించండి

**గుణదల, - నవభూమి :** విద్యుత్ సంస్థల్లో ఉన్న దళారీ వ్యవస్థను రద్దు చేయాలని, విద్యుత్‌శాఖ ద్వారా వేతనాలు చెల్లించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఏపీ విద్యుత్‌శాఖ కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి పుట్లూరి నాగార్జున కోరారు. నగర పర్యటనకు వచ్చిన మంత్రిని శుక్రవారం సంఘం నేతలు కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 26వేల మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థనే నమ్ముకుని పనిచేస్తున్న వారికి వైద్య సదుపాయాలు, పదవీ విరమణ చేసే వారికి టెర్మినల్ బెనిఫిట్స్ లభించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. పలు చోట్ల వాచ్‌మెన్లు లేకుండా ఆపరేటర్లు ఒక్కరే వి?ధులు నిర్వహిస్తున్నారని ఇది చాలా ఇబ్బందిగా ఉందన్నారు.



## రూ.257.14 కోట్లు కావాలి

**విజయవాడ- నవభూమి :** జిల్లావ్యాప్తంగా నాలుగు పట్టణ ప్రాంతాల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణానికి గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిర్మాణాలను మూడొంతులకు కుదించేసింది. కేవలం బెండర్ల పూర్తయ్యి.. క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నట్టు వాటినే అలా ఉంచింది. పనులను కూడా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఐదేళ్లుగా లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో టిడ్కో ఇళ్లను ముందుకు తీసుకెళ్లడానికి వీలుగా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో జిల్లా యంత్రాంగం కార్యాచరణ రూపొందించుకుంది. మిగులు పనులు పూర్తి చేయటానికి బడ్జెట్ ఎంత కావాలో నిర్దేశించింది. ఈ విషయాన్ని ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి కూడా తీసుకెళ్లింది. ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి కాంట్రాక్టర్ల బకాయిలతో పాటు మిగులు పనులు పూర్తి చేయటానికి తగిన బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు జక్కంపూడిలో టిడ్కో ఇళ్లు నిర్మిస్తున్న కాంట్రాక్టు సంస్థ ఎన్‌సీసీకి రూ.13.38 కోట్లు, తిరువూరు, జగ్గయ్యపేట (గురుకుల పాఠశాల-1), నందిగామలోని హనుమంతపాలెంలో ఇళ్లు నిర్మిస్తున్న ఎల్అండ్‌టీ సంస్థకు రూ.1.46 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి.



## దేశానికి క్రీడా రాజధానిగా అమరావతి



**ఇబ్రహీంపట్నం, - నవభూమి :** రాబోయే కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం క్రీడాంధ్రప్రదేశ్ కావడంతో పాటు రాజధాని అమరావతి ప్రాంతం దేశానికే క్రీడా రాజధానిగా అభివృద్ధి చెందుతుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. మూలపాడులో ఏపీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు నిర్వహించే అమరావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పోటీలను శుక్రవారం శాప్ చైర్మన్ రవి నాయుడితో కలిసి ఆయన ప్రారంభించారు. కేశినేని ఫౌండేషన్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, శాప్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పది టీమ్‌లు తలపడుతున్నాయి. టోర్నమెంట్‌ను ఎంపీ ప్రారంభించారు. జాతీయ పోటీల నిర్వహణకు రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఏపీకి ఐపీఎల్ టీమ్ కూడా ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. మూలపాడు ప్రాంతంలోనే స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నెలకొల్పేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని, అత్యుత్తమ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అభివృద్ధికి ఐసీసీ చైర్మన్ జైషా హామీ ఇచ్చారని తెలిపారు. సెలవుల్లో 5 లక్షల మంది పిల్లలకు వేసవి శిక్షణ ఇప్పిస్తున్నట్లు శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గోనె సంచులు ఇవ్వండి



**తిరువూరు- నవభూమి :** ధాన్యాన్ని మిల్లులకు తోలేందుకు గోనెసంచులు ఇవ్వాలంటూ శుక్రవారం రైతులు రాజు గూడెం సొసైటీ వద్ద ఆందోళనకు దిగారు. మండలంలోని వావిలాల శివారు రాజుగూడెం పీఏసీఎస్ పరిధిలోని వావిలాల, ఎర్రమాడు, పెద్దవరం పంచాయతీల్లో మూడువేల ఎకరాల్లో వరి కోతలు పూర్తవడంతో ధాన్యం కల్లాల్లో ఎండబెట్టిన రైతులు ధాన్యం అమ్మేందుకు సంచులకోసం సొసైటీ చుట్టూ తిరుగుతు న్నారు. సిబ్బంది పట్టించుకోకపోవడంతో, కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. సొసైటీకి వస్తున్న సంచులను కొందరు పెద్దలు మధ్యలోనే ఇళ్లకు తరలిస్తున్నారని, ముందుగా ధాన్యం కోసిన వారికి సంచులు అందించకుండా, వరికోతలు చేపట్టని వారికి సొసైటీ నుంచి సంచులు అందిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రోజుల తరబడి కల్లాలో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపా డలేకపోతున్నామని, వర్షం కురిసి తడిసి దెబ్బతింటుందని రైతులు, కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజుల నుంచి కల్లాల్లోనే ధాన్యం వరికోతలు పూర్తిచేసి 20 రోజులయింది. సొసైటీ చుట్టూ సంచులకోసం తిరుగుతున్నాం. గతంలో దిగుమతి చేసిన సంచులు ఎవరికి ఇచ్చారో తెలియదు. సొసైటీకి సంచులు వస్తున్నా సన్న, చిన్నకారు రైతులకు అందడం లేదు. కొమ్మినేని కోటేశ్వరరావు, రైతు, రాజుగూడెం వర్షం వస్తే తీవ్రంగా నష్టపోతాం సొసైటీకి కావాల్సిన సంచులు అందేలా అధికారులు చూడాలి. కోసిన ధాన్యాన్ని కల్లాల్లో, ఖాళీ స్థలాల్లో ఎండబెట్టాం. అకాలవర్షం వస్తే తీవ్రంగా నష్టపోతాం. కొమ్మినేని వీరయ్య, రైతు, రాజుగూడెం కోతలు పూర్తిచేసిన రైతులకే సంచులు ఈ క్రాప్ బుకింగ్ అయ్యి వరి కోతలు పూర్తిచేసిన రైతులకే సంచులు అందిస్తున్నాం. కొందరు రైతులు తమ సొంతవాహనాల్లో మిల్లుల నుంచి సంచులు తెచ్చుకుంటున్నారు. ఇప్పటి వరకు 25, 600 సంచులు అందించాం. సంచుల కోసం నివేదిక అందించాం, వస్తున్నాయి. సూర్యారావు, రాజుగూడెం సొసైటీ సీఈవో సంచులు సత్వరమే అందిస్తాం: ఆర్డీవో మాధురి డివిజన్ పరిధిలో రైతులకు అవసరమైన గోనె సంచులు సత్వరమే అందిస్తామని ఆర్డీవో మాధురి తెలి పారు. రాజుగూడెం సొసైటీ పరిధిలోని రైతులు ధాన్యం సంచులు అందక పడుతున్న ఇబ్బందుల్ని ఆర్డీవో దృష్టికి ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ తీసుకెళ్లారు. దీంతో ఆర్డీవో స్పందించి సొసైటీకి అవసరమైన సంచులు అందిస్తామని, అవసరమైన వాహనాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

## నిరుపయోగంగా వ్యవసాయ మార్కెట్‌యార్డు

**పెద్దదోర్నాల, - నవభూమి :** ప్రభుత్వం రెండు మండలాల రైతుల ప్రయోజనం కోసం నిర్మిం చిన వ్యవసాయ మార్కెట్‌యార్డు వినియోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరింది. లక్షల రూపాయలు విలువైన స్థలాన్ని సేకరించడమే కాకుండా భవనాలు నిర్మించింది. కాని వినియోగంలోకి తీసుకురాక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా, ప్రజాధనం వృథా అయ్యింది. కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి పక్కనే విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో రైతులకు అందుబాటు లో 16 ఎకరాలలో వ్యవసాయ మార్కెట్ నిర్వహణ కోసం 3 దశాబ్ధాల క్రితం షెడ్డు, శీతల గిడ్డంగులు కోసం 2 భవనాలు, కార్యాలయం నిర్మించింది. వీటి నిర్వహణను వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలో భాగం చేశారు. పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఉద్యోగిని కూడా నియమించారు. మండలం నుండి బయట ప్రాంతాలకు తరలివెళ్లే ధాన్యం, పంటలను కూడా పరిశీలిస్తున్నారు. అయితే యార్డు ఆలనాపాలనా కరు వైంది. ఇంతవరకు సంబంధిత అధికారులు గానీ, పాలకులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఆవరణంతా చిల్ల కంపతో అల్లుకుపోయి అస్తవ్యస్తంగా తయారైంది. ప్రహరీ గోడలు కూలిపోతున్నాయి. ఇనుప గేట్లు తుక్కుపట్టి పోతున్నాయి. దీంతో ఈ ప్రాంతం అసాం ఘిక కార్యకలాపాలకు ఆవాసంగా మారింది. అప్పుడప్పుడు కొందరు కొంత స్థలాన్ని బాగు చేసుకుని క్రీడా పోటీల నిర్వహణ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ చేపడుతున్నారు. ఇప్పటికే కొంత భాగాన్ని ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయం, వైద్య ఉప కేంద్రం, రైతుభరోసా కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మిగిలిన స్థలం మాత్రం నిరుపయోగంగానే ఉంది.

### ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ-వేస్ట్ ప్రత్యేక

## నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలి

◆ ఈ- వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, ఏప్రిల్ 19 నవభూమి** ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ-వేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ- వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓడిఎఫ్ ప్లస్ కింద ఉన్న అనంతపురం రూరల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామం వద్దనున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం గ్రామ వద్దనున్న జాతీయ రహదారిలో ఈ వేస్ట్ కలెక్షన్ కౌంటర్ ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఈ- వేస్ట్ ప్రత్యేక నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అక్కడే చలివేంద్రాన్ని ప్రారంభించి నీటిని తాగారు. అనంతరం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తదనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మరుగుదొడ్లు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, జామ చెట్లను పెంచాలని, కేంద్రానికి బీరువా ఇవ్వాలని, టాయిలెట్లకు నీటి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఆ తర్వాత గ్రామంలోని కుళ్లాయప్ప ఇంటికి వెళ్లి మరుగుదొడ్డి కట్టుకున్నారా అంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, అక్కడ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యం చేసి గ్రామాల్లో పరిశుభ్రతపై ఎలాంటి యాక్టివిటీలు చేపడతారనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ - వేస్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టాలని, కొత్త పరికరాలు వచ్చినప్పుడు పాత వాటిని వదిలివేయాలన్నారు. ఇళ్లతో పాటు ఆలయాలను కూడా పరిశుభ్రంగా పెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయని, కమ్యూనిటీ కాంప్లెక్స్ కూడా కట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లు ఇంటి వెనకాల ఉండేలా చూసుకోవాలన్నారు. పరిశుభ్రత అనేది ఎంతో ముఖ్యమని, ఈ విషయమై ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజలకు తాగడానికి నీటి సౌకర్యం ఉండాలన్నారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లలో మండల వారిగా వర్మీ కంపోస్ట్ తయారు, అమ్మకాలు గురించిన వివరాలు అందజేయాలన్నారు. మండలంలో ప్రతి పొదుపు సంఘాల మహిళలు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రామస్తులంతా పారిశుద్ధ్యనికి పెద్దపీట వేయాలని సూచించారు. ఈ సందర్భంగా చేతులు ఎలా శుభ్రంగా కడుక్కోవాలి అనే







విషయమై వైద్య శాఖ సిబ్బంది డెమో చేసి చూపించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి జిల్లా కలెక్టర్, తదితరులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ గురుప్రసాద్, ఎంపిడిఓ దివాకర్, తహసీల్దార్ మోహన్ రావు, పంచాయతీ సెక్రెటరీ అశోక్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య బాపట్లగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు

## సమష్టిగా కృషి చేయాలి

**బాపట్ల - నవభూమి :** ఆరోగ్య బాపట్లగా తీర్చించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కోరారు. శనివారం పట్టణంలోని 23వ వార్డు వివేకనంద కాలనీలో మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహించారు. ఆర్ ఆర్ ఆర్ ఈ వేస్ట్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణానికి, ప్రజలకు,జంతువులకు కూడా హాని తలపెడుతున్న అతిపెద్ద సమస్య అయినటువంటి ప్లాస్టిక్ భూతాన్ని ప్రతి ఒక్కరం కూడా స్వచ్ఛందంగా నిషేధిద్దామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన గృహాలలో ఉన్న పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పొరపాలక సంఘం కు అందజేయడం ద్వారా వారు వాటిని రెడ్యూస్ రీ యూస్ రీసైకిలింగ్ చేయడానికి తరలిస్తారన్నారు. గత ఆరు నెలలుగా ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛంద సంస్థ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చెత్త నుండి సంపద సృష్టి కాన్సెప్ట్ తో ఈనాటి స్వచ్ఛ్ ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు. సర్క్యులర్ ఎకనామి లక్ష్యంగా ఈ వేస్ట్ సేకరణ జరుగుతుందన్నారు. ఆరోగ్య బాపట్లగా ఆరోగ్య జిల్లాగా ఆరోగ్య రాష్ట్రంగా ఆరోగ్య దేశంగా మనం తీర్చిదిద్దుకోగలమని దానికి మనందరం సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘ పరిధిలో దోమల నివారణకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. దోమల నివారణకు ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామన్నారు. దోమల లార్వ వృద్ధి చెందకుండా డ్రైనేజీల పూడిక తీత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామన్నారు. రానున్న మూడు నాలుగు రోజుల్లో ప్రధాన డ్రైనేజీ అయినటువంటి తవ్వ కాలువ లో మట్టి పూడిక తీత పనులను ప్రారంభిస్తామన్నారు. పట్టణ పారిశుద్ధ్యంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని కొనియాడారు. వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎన్నడూ లేని విధంగా పురపాలక సంఘ పరిధిలో ఉన్న అన్ని పార్కులను సుందరకరించామన్నారు. పట్టణ అభివృద్ధికి, పట్టణ సుందరీకరణకు అందరం కలిసి కృషి చేద్దామని హితవు పలికారు. 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను పన్నుల వసూళ్లలో 95శాతం అధిగమించేందుకు కృషిచేసిన కమిషనర్ ని, రెవెన్యూ విభాగ సిబ్బందిని పురపాలక సంఘ సిబ్బందిని, సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ వారు అందజేసిన చేతి గ్లౌజులను, మాస్కులను పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. అనంతరం కమిషనర్ సభకు హాజరైన అందరి చేత స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ











సలగల. రాజశేఖర బాబు, రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,తహశీల్దారు షేక్.సలీమా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





## రాజీనా.. రాజీనామానా..?



**తిరువూరు, - నవభూమి :** తిరువూరు మునిసిపల్ చైర్‌పర్సన్ రాజీనామా అంశం నాటకీయ పరిణామాల మధ్య మరో గందరగోళానికి దారితీసింది. గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశం మధ్యలో చైర్‌పర్సన్ కస్తూరిభాయి అర్థంతరంగా వెళ్లిపోవడం, ఆ తర్వాత అస్వస్థతకు గురికావడం, రాజీనామా ఆమోదం పొందకపోవడం.. వంటి పరిణామాలపై కొందరు వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు గుర్రుగా ఉన్నారు. రాజీనామా విషయంలో తాడోపేడో తేల్చుకుంటామని, లేదంటే ముకుమ్మడిగా తమ పదవులు, పార్టీకి రాజీనామా చేస్తామని వారంతా అల్టిమేటం జారీ చేయడంతో అధిష్ఠానం ఈ సమస్య పరిష్కారంపై మల్లగుల్లాలు పడుతోంది. ఆది నుంచీ వివాదమే.. తిరువూరు మునిసిపాలిటీకి చెందిన 20 వార్డుల్లో 17 వార్డులు గెలుచుకున్న వైసీపీ.. చైర్‌పర్సన్ నియామకంలో తొలి నుంచి వివాదాలు ఎదుర్కొంటోంది. మొదట్లో చైర్‌పర్సన్‌గా మోదుగు ప్రసాద్ పేరును అప్పటి ఎమ్మెల్యే ప్రతిపాదించగా, అధిష్ఠానం కస్తూరిభాయిని ఖరారు చేసింది. అయితే, రెండేళ్ల తర్వాత రాజీనామా చేయాలని, మరొకరికి అవకాశం కల్పించాలని అప్పటి ఎమ్మెల్యే ఆదేశించారు. నాటి నుంచి వైసీపీ కౌన్సిలర్లలో విభేదాలు మొదలయ్యాయి. రెండేళ్ల తర్వాత ఆమె రాజీనామా చేయకపోవడంతో కొందరు వైసీపీ కౌన్సిలర్లు సహాయ నిరాకరణ చెపట్టారు. అధిష్ఠానం కూడా పట్టించుకోకపోవడంతో వివాదం ముదిరింది. పాలన నాలుగేళ్లు పూర్తవడంతో అసమ్మతి కౌన్సిలర్లు, కలెక్టర్, ఆర్డీవో, మునిసిపల్ కమిషనర్‌కు అవిశ్వాసం నోటీసు అందించారు. వివాదం తీవ్రం కావడంతో అధిష్ఠానం అసమ్మతివాదుల్ని బుజ్జగించే ప్రయత్నం చేసింది. దీంతో గతనెల 3న కస్తూరిబాయి రాజీనామా సమర్పించారు. గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ రాజీనామా ఆమోదించాల్సి ఉంది. అయితే, సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే ఆమె అస్వస్థతకు గురయ్యారు. సమావేశం మధ్యలోనే ఆసుపత్రికి వెళ్లిపోయారు. దీంతో సమావేశం వాయిదా పడటంతో, వైసీపీ అమ్మతి కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక వైసీపీ నాయకులను కలిశారు. సమస్యను పరిష్కరించకుంటే, పార్టీకి, పదవులకు రాజీనామా చేసి, సొంత పనులు చేసుకుంటామని కౌన్సిలర్లతో పాటు పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు తెగేసి చెప్పారు. బుధవారం వరకు ఓపిక పట్టాలని, అన్ని సమస్యలు సర్దుకుంటాయని నాయకులు అసమ్మతి వాదుల్ని బుజ్జగించినట్లు తెలుస్తోంది. చైర్‌పర్సన్ రాజీనామాను ఆమోదిస్తే, బోర్డుకు ఉన్న 10 నెలల కాలంలో నూతన చైర్‌పర్సన్ ఎన్నుకునే అవకాశం ఉంటుందా, లేదా అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



**మార్కాపురం - నవభూమి :** గ్యాస్‌గోడౌన్లలో ఎల్లవేళలా అప్రమ త్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖా ధికారి రామకృష్ణ అన్నారు. అగ్నిమాపక వారో త్సవాలలో భాగంగా భారత్ గ్యాస్ గోడౌన్ లలో అగ్నిప్రమాదాల నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలను సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోడౌన్లలో వెంటిలేషన్ సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. గోడౌన్ ప్రాంతాలలో సిగరెట్లు తాగకుండా నో స్మోకింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సిలండర్ డెలివరీ చేసేటప్పుడు చెక్ చేసుకోని ఇవ్వాలన్నారు. వేసవిలో ఆదమరిస్తే అగ్ని ప్రమాదాలే ఎర్రగొండపాలెం : వేసవి ఉష్ణోగ్రతలు పెరిగాయని అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్ఎఫ్‌వో మాల్యాద్రి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎర్రగొండపాలెంలోని హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ వద్ద అవగాహన కల్పించారు. అగ్నిప్రమాద నివారణపై అవగాహన పెద్దదోర్నాల: స్థానిక భారత్ పెట్రోల్ బంకు వద్ద ప్రజలకు అగ్నిప్రమాదాలపై ఆ శాఖ సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పిం చారు. అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా కేంద్రం అధికారి హరిబాబు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల సిన జాగ్రత్తలపై ప్రయోగాత్మకంగా వివరించారు. కంభం : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కందులాపురం పంచాయతీలోని గ్యాస్‌గోడౌన్, పెట్రోల్‌బంకుల వద్ద అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన జాగ్ర త్తల గురించి సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు. పెట్రోల్ బంకుల్లో పని చేసే సిబ్బందికి, ప్రజలకు అగ్ని ప్రమాదాలపై నివారణ చర్యల కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కంభం అగ్నిమాపక అధికారి పిచ్చయ్యచౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్న మానుపై నల్లనయ్యగా చెన్నయ్య

**మార్కాపురం - నవభూమి :** మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. చెన్నకేశవస్వామి శుక్రవారం తెల్లవారుజామున మురళీకృష్ణ అలంకారంలో పొన్నవాహనంపై నాలుగు మాడవీధులలో విహరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యుల ఆధ్వర్యంలో పొన్నమాను వాహనంపై చెన్నకేశవ స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. నాలుగు మాడవీధులలో విహరించిన స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కనక తప్పెట్లు, వివిధ కళారూపాలు, మహిళా కోలాటాల బృందం, కోలాటాలతో నగరత్సోవం సాగింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఈవో గొలమారి శ్రీనివాసులరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, ఉభయదాతలు నగరోత్సవంలో పాల్గొన్నారు.